# హిందీభాషను బలవంతంగా రుద్దొద్దు

- దేశంలో రెండోస్థానంలో ఉన్న తెలుగుకు ప్రాధాన్యమేదీ?
- ప్రధానిగా మోదీని గౌరవిస్తా.. రాజకీయంగా విభేదిస్తా
- ఉచితాలు పంచడంపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి
- ఒలింపిక్స్‌కు అహ్మదాబాద్ కంటే హైదరాబాద్ ఉత్తమం
- ఇండియా టుడే కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ సీట్లు ఇచ్చిన దక్షిణాదిపై ప్రతీకారం తీర్చుకునేందుకు బీజేపీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని, దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తోం దని, ఇందుకు నియోజకవర్గాల పునర్విభజన అనే ఆయుధాన్ని ఎంచుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేంద్రం ఆదేశాల మేరకు కుటుంబ నియంత్రణను తాము సమగ్రంగా అమలు చేసినందుకు మూల్యం చెల్లించాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. పునర్విభజనతో దక్షిణాది మాత్రమే కాకుండా పంజాబ్ వంటి రాష్ట్రాలు కూడా నష్టపోతాయని, రాజస్థాన్, బిహార్, యూపీ వంటి బీమారు రాష్ట్రాలు ఎక్కువ ప్రయోజనాలు పొందుతాయని తెలిపారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన ఇండియా టుడే కాంక్లేవ్‌లో ఆయన మాట్లాడారు. దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకే పునర్విభజన చేస్తున్నారన్నారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని, ప్రో రేటా ప్రకారం చేసినా ఇదే పరిస్థితి నెలకొంటుందని వివరించారు. "ఉదాహరణకు ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రస్తుతం 80 సీట్లు ఉన్నాయి. ప్రో రేటా ప్రకారం 50 శాతం సీట్లు పెంచాలని అనుకుంటే అక్కడ 120కి పెరుగుతాయి. అదే సమయంలో, తమిళనాడులో ప్రస్తుతం 39 సీట్లున్నాయి. అక్కడ 50 శాతం చొప్పున పెంచితే 60 సీట్లు అవుతాయి. ప్రస్తుతం ఆ రెండు రాష్ట్రాల్లోని అసెంబ్లీ సీట్ల మధ్య తేడా 40 మాత్రమే. కానీ, ప్రో రేటా ప్రకారం సీట్లను పెంచితే ఈ తేడా ఏకంగా 60కి చేరుతుంది. ఒక్క రాష్ట్రంలోనే ఇంత తేడా ఉంటే.. మిగతా రాష్ట్రాల పరిస్థితి ఏమిటి?" అని ప్రశ్నించారు. దక్షిణాదిలో ప్రస్తుతం 126 లోక్‌సభ సీట్లు ఉన్నాయని, ఇక్కడ 50 శాతం పెంచితే గరిష్ఠంగా 62 పెరుగుతాయని.. మొత్తంమీద 185 సీట్లకు దాటదని వివరించారు. దక్షిణాదిలో బీజేపీకి తగిన ప్రాతినిధ్యం లేదని, మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినా ఆ పార్టీకి వచ్చిన 240 సీట్లలో ఇక్కడ గెలిచింది కేవలం 29 సీట్లు మాత్రమేనని గుర్తు చేశారు. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోందని ఆరోపించారు. అందరికీ మంచి జరగాలని ఉంటే అఖిలపక్ష సమావేశాన్ని ఎందుకు నిర్వహించడం లేదని నిలదీశారు. ప్రభుత్వపరమైన నిర్ణయాన్ని అధికారులపై ఎందుకు వదిలేస్తున్నారని ప్రశ్నించారు. పునర్విభజనపై అన్ని రాజకీయ పార్టీలను పిలిచి చర్చించాలని డిమాండ్ చేశారు. కుటుంబ నియంత్రణ విధానానికి ముందు 1971 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని అన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఎక్కువ మంది పిల్లల్ని కనాలని చెబుతున్నారుగా అని ప్రశ్నించగా.. "30ఏళ్ల తర్వాత పునర్విభజన చేపట్టమనండి. అప్పుడు దక్షిణాది సత్తా ఆధారంగా సంఖ్య పెరుగుతుంది. అప్పుడు మా నియోజకవర్గాలూ పెరుగుతాయి" అంటూ నవ్వులు పూయించారు. హిందీ ఈ దేశంలో ఎక్కువ మంది మాట్లాడే భాష మాత్రమేనని, అది జాతీయ భాష కానేకాదని రేవంత్ చెప్పారు. హిందీని బలవంతంగా రుద్దాల్సిన అవసరం లేదని, ఎవరైనా ఏ భాషనైనా నేర్చుకునే అవకాశం కల్పించాలని సూచించారు. "హిందీ తర్వాత అత్యధికంగా తెలుగు, బెంగాలీ భాషలు మాట్లాడే వారున్నారు. మరి, తెలుగుకు ఎంతమేర ప్రాధాన్యం ఇస్తున్నారు? సివిల్స్ పరీక్షల్లో తెలుగు ఎందుకు లేదు!?" అని ప్రశ్నించారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ప్రయోగించి, వారిని బలహీనపరిచి ఎన్నికల్లో బీజేపీ గెలుస్తోందని రేవంత్ రెడ్డి విమర్శించారు. విద్యార్థి, యువజన, మహిళ తదితర సంఘాలు కాంగ్రెసకు అనుబంధ సంస్థలైతే.. ఈడీ, సీబీఐ, ఐటీలు బీజేపీకి అనుబంధ సంస్థలని ఎద్దేవా చేశారు. నార్కోటిక్స్, ఐటీ, సీబీఐ, ఈడీ సంస్థలను రేవంత్ రెడ్డి 'నైస్'గా అభివర్ణించారు. ప్రత్యర్థులను ఐస్ చేసేందుకు నైస్‌ను ప్రయోగిస్తున్నారని అన్నారు.

ప్రధాని మోదీది టెస్టు మ్యాచ్ అని, తనది 20 - 20 మ్యాచ్ అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. "గుజరాత్ నమూనాకు కాలం చెల్లింది. ఇప్పుడిక తెలంగాణ నమూనానే దేశానికి ఆదర్శం. తెలంగాణ నమూనా ముందు గుజరాత్ నమూనా ఎందుకూ పనికి రాదు. గుజరాత్‌కు మోదీ బ్రాండ్ అంబాసిడర్ అయితే, తెలంగాణకు నేనే బ్రాండ్ అంబాసిడర్" అని అన్నారు. గిఫ్ట్ సిటీ పేరుతో కేవలం గుజరాత్‌నే అభివృద్ధి చేయాలని మోదీ అనుకుంటున్నారని, అక్కడ కల్పించిన రాయితీలను ఇతర రాష్ట్రాల్లో ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో విదేశీ పెట్టుబడులకు ఎందుకు అవకాశం ఇవ్వడం లేదన్నారు. అన్ని పెట్టుబడులు గుజరాత్‌కే తరలిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో ఉన్న మౌలిక సదుపాయాలు అహ్మదాబాద్‌లో ఎక్కడున్నాయని నిలదీశారు. హైదరాబాద్‌లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని ప్రారంభించామని, అది ఐదేళ్లలో ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా రూపుదిద్దుకుం టుందని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధికి ఫలానా వ్యక్తి కారణమంటే తాను అంగీకరించబోనని, బ్రిటిష్ వారు, కులీ కుతుబ్ షా, నిజాం నుంచి మర్రి చెన్నారెడ్డి, చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి ఇలా ప్రతి ఒక్కరూ హైదరాబాద్ అభివృద్ధికి కారణమయ్యారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలు, ఓబీసీలకు కాంగ్రెస్ పార్టీయే రిజర్వేషన్లు కల్పించిందని, ఇప్పుడు ఓబీసీలకు వారి జనాభా ప్రాతి పదికన రిజర్వేషన్లు పెంచాలని తాము భావిస్తున్నామని తెలిపారు. వాళ్ల డిమాండ్ సరైనప్పుడు ఇవ్వడంలో తప్పేం ఉందని ప్రశ్నించారు. ప్రతి మత విశ్వాసాన్ని తాము గౌరవిస్తున్నామని, తిరుపతి వెళ్లే వారికి రాయితీలు ఇస్తున్నామని ఓ ప్రశ్నకు జవాబిచ్చారు. "దేశ ప్రధానిగా మోదీకి ఇవ్వాల్సిన గౌరవం ఇస్తా. తెలంగాణకు సీఎంగా రాష్ట్రానికి కావాల్సినవి డిమాండ్ చేస్తా. అది నా హక్కు.. బాధ్యత. కాంగ్రెస్ ప్రతినిధిగా బీజేపీతో రాజకీయంగా విభేదిస్తా" అని అన్నారు. మోదీకి, తనకు మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని, మోదీని వ్యక్తిగా కాకుండా విధానపరంగానే తాను వ్యతిరేకిస్తున్నానని వివరించారు.

**ఉచితాలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి**

కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పుడు కేవలం రూ69 వేల కోట్లు మాత్రమే అప్పు ఉండేదని, పదేళ్లలో రూ.6 లక్షల కోట్లకుపైగా అప్పులు చేసి ప్రజలపై భారం మోపారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. అయినా, ప్రజలకు ఇచ్చిన హామీలను తాము నెరవేరుస్తున్నామని చెప్పారు.




నవభూమి

తెలంగాణ

అనుబంధం

08 మార్చి ,2025 శనివారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలించేలా

# బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు

- కాంగ్రెస్‌పై ప్రజల్లో పెరుగుతున్న విముఖత
- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం
- ఎర్రవల్లి ఫాంహౌజ్‌లో పార్టీ కీలక నేతలతో సమావేశం
- తెలంగాణ సమాజం గర్వించేలా రజతోత్సవ వేడుకలు
- ఏప్రిల్ 27న వరంగల్‌లో లక్షలాది మందితో బహిరంగ సభ



**సిద్దిపేట-నవభూమిబ్యూరో:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ ఆశపెట్టిన గ్యారెంటీలపై రాష్ట్ర ప్రజలు నిజానిజాలు తెలుసుకున్నారని బీఆర్ఎస్ అధి నేత కేసీఆర్ అన్నారు. ఇప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు బ్రహ్మరథం పట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో పార్టీ కీలక నేతలతో కేసీఆర్ సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా తెలంగాణ రాష్ట్రానికి వ్యతిరేకంగా పని చేస్తుందని ఆరోపించారు.

బీఆర్ఎస్ పార్టీని పటిష్టం చేసుకుని దేశ రాజకీయాల్లో కీలకంగా నిలవాలని నేతలకు కేసీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని, పార్లమెంట్‌లో సరైన ప్రాతినిధ్యం లేకపోవడం వల్లే రాష్ట్ర హక్కులకు భంగం కలుగుతోందని కేసీఆర్ చెప్పారు. పార్టీలో యువత, మహిళల భాగస్వామ్యం పెంచాల్సిన అవసరం ఉందని, వరంగల్‌లో భారీ బహిరంగ సభ తర్వాత పార్టీని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర సాయి వరకూ బలపర్చాలని సూచించారు. నూతన కమిటీలతో ప్రతినిధుల సభ ఏర్పాటు చేయాలని, బహిరంగ సభ కోసం త్వరలోనే నియోజకవర్గాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించాలని చెప్పుకొచ్చారు.

కాగా, బీఆర్ఎస్ ప్లీనరీ మీటింగ్, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక, పార్టీ బహిరంగ సభపై బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చలు జరిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలించేలా బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు నిర్వహించాలని చెప్పారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. ఈ మేరకు ప్రతి జిల్లాలోనూ సన్నాహక సమావేశాలు నిర్వహించి కార్యకర్తలను వరంగల్ సమావేశానికి తరలించాలని చెప్పారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కంకణ బద్ధులై మరింతగా పోరాడుతామని నేతలతో అన్నారు.

బీఆర్ఎస్ తెలంగాణ సమాజ రాజకీయ అస్తిత్వ పార్టీ అని, రాష్ట్ర ప్రజల గుండెల్లో నెలువై ఉందని కేసీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రానికి రక్షణ కవచం బీఆర్ఎస్ అని, దాని రజతోత్సవ వేడుకల్లో తెలంగాణ సమాజమంతా భాగస్వాములే అని చెప్పుకొచ్చారు. తెలంగాణ సమాజం గర్వించేలా రజతోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు కేసీఆర్ చెప్పారు. మరోవైపు ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతానని పార్టీ నేతల దగ్గర కేసీఆర్ అన్నట్లు తెలుస్తోంది.


అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని, భర్తను చంపించిన భార్య 2

## కాట్రపల్లి అసర్ ఖానా పనులు ప్రారంభించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 7 (నవభూమి):** రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో.స్థానిక ముస్లిం లు, గ్రామ పెద్దల వినతి మేరకు, ఇటీవల ఇచ్చిన హామీ మేరకు పిరమ్మల మజీద్ (ఆసర్ ఖానా) ఎస్ ఆర్ ఆర్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతున్న సందర్భంగా, ఈ రోజు స్థానిక ముస్లింలతో పనులను ప్రారంభించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబి పరుపతి శ్రీనివాస్ రెడ్డి అసర్ ఖానా పనులను సాధ్యమైనంతవరకు వేగంగా జరపాలని తన బృందానికి తెలియజేయడం జరిగింది ఎట్టి పరిస్థితులలో జాప్యం జరగకూడదని శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలను జారీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మస్జీద్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పరిగి,మార్చి 7 (నవభూమి )** వికారాబాద్ జిల్లా, దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద సీసీ రోడ్ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి గ్రామం అభివృద్ధి చెందడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మొగులయ్య, డి శేఖర్ కే చందర్, గఫార్, ఇ గురుగౌడ్ పి వెంకటాయ గౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణ కుంట లింగప్ప గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంపట్రావుపల్లి పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**వీపనగండ్ల మార్చి 8 నవభూమి:**–వనపర్తి జిల్లా, వీపనగండ్ల మండలం సంపట్రావుపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ వేడుకలలో అమ్మ ఆదర్శ పథకం కమిటీ చైర్మన్ బక్కమ్మ, ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు చిన్నయ్య, మాట్లాడుతూ,, చిన్నారులు ఆయా అధికారుల పాత్రలో విద్యార్థులు చక్కటి ప్రదర్శన కనపడ్చి, డీఈవో గా ఉదయ్ కిరణ్, ఎంఈఓ గా రాజేష్, హెచ్ఎం గా రాఘువేంద్ర బాధ్యతలు స్వీకరించి ఆయా విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాత్రల్లో ఎంతో అల్లరించారు. అలాగే ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నంత స్థాయిలో ఎదగాలని విద్యార్థులకు కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, ఎత్తపు శంకర్, లింగయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి పాత బస్టాండ్ పునః ప్రారంభ పనులను ప్రారంభించిన అధికారులు

- 40 సంవత్సరాల నుండి చిరు వ్యాపారం చేస్తున్న వారికి కూడా సౌకర్యాలు కల్పించి తగు రక్షణ కల్పించాలని ఐక్యవేదిక డిమాండ్
- పర్యవేక్షించిన అఖిలపక్ష ఐక్యవేదిక
- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్



**వనపర్తి మార్చి 07(నవభూమి ప్రతినిధి):**–వనపర్తి పాత బస్టాండ్ పున ప్రారంభించడానికి అధికారులు గుత్తేదారులు పని ప్రారంభించడంతో, దానికోసం మూడు సంవత్సరాలుగా పోరాటం చేయడం జరిగింది. అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు అక్కడికి వెళ్లి పనులు పరిశీలించి అధికారులను విషయం అడిగి తెలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాలుగా ప్రజల ఇబ్బందులు తొలగిపోతున్నందుకు సంతోషపడుతున్నామని, అఖిలపక్ష ఐక్యవేదిక ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని వారికి ఇబ్బంది కలిగినచో అక్కడే పోరాటం మొదలవుతుందని అధ్యక్షుడు సతీష్ యాదవ్ తెలిపారు. ఇందుకు సహకరించిన అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే అక్కడ 40 సంవత్సరాల నుండి చిరు వ్యాపారం చేసుకున్న వారికి కూడా సౌకర్యాలు కల్పించాలని వారికి తగు రక్షణ కల్పించాలని ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు రాష్ట్ర టిడిపి నాయకులు కొత్తగొల్ల శంకర్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, పుట్టపాక బాలు రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మరుగుగున పడ్డ బిసి మాజీ ఎమ్మెల్యేల పేర్లు వెలుగులోకి తెచ్చినందుకు ప్రత్యేక దన్యవాదాలు

- ఐక్యవేదిక సభ్యులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే జయరాములు కుటుంబం
- బిసి మాజీ ఎమ్మెల్యే ల పేర్లు పెట్టడం గర్వకారణం





**వనపర్తి మార్చి 07(నవభూమి ప్రతినిధి):**–శుక్రవారం ఉదయం అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఇంటికి వచ్చి ఐక్యవేదిక సభ్యులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే జయరాములు కుటుంబం మరుగుగున పడ్డ బిసి మాజీ ఎమ్మెల్యేలను వెలుగులోకి తెచ్చిన సందర్భాన్ని గుర్తు చేస్తూ జయరాములు కూతురు భరణి మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా వనపర్తికి దూరంగా ఉన్న మేము కూడా పట్టించుకోని మా నాన్న పేరు గానీ, డాక్టర్ బాలకృష్ణయ్య పేరుగాని, అయ్యప్ప పేరుగాని, మిగతా ఎమ్మెల్యే పేర్లు వెలుగులోకి తేచ్చిన ఐక్యవేదిక నాయకులను మనస్ఫూర్తిగా మా కుటుంబం తరఫున అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నమని తెలిపారు. అలాగే వనపర్తి లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఎనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మా నాన్న పేరు పెట్టడాన్ని, హాస్పిటల్ కు డాక్టర్ బాలకృష్ణయ్య పేరు పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు, ప్రతిపాదించిన ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు కూతుర్లు అరుణ, రోహిణి, భరణి, కుమారుడు వశిష్ట, అల్లుళ్ళు రంగస్వామి అలాగే ఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాబు గౌడ్, ఐక్యవేదిక సభ్యులు వెంకటేశ్వర్లు, కొత్త గోళ్ళ శంకర్,గౌని కాడి యాదయ్య, విజేత రాములు, నరసింహ, తేజ వర్ధన్ యాదవ్, దేశి తిమ్మన్న, బొడ్డుపల్లి సతీష్,శివకుమార్, బాలు, రాజేష్ యాదవ్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కంకర రోడ్డుకు మోక్షం ఎప్పుడో

- పాలేపల్లి నుండి ఐనాపూర్ వెళ్లే రోడ్డుపై కంకరతో ప్రమాదం
- తరచుగా ద్విచక్ర వాహనదారులు కంకర రోడ్డుపై వెళ్తుండగా అదుపుతప్పి ప్రమాదం బారిన పడ్డ



**పరిగి,మార్చి 7 (నవభూమి)** పాలేపల్లి నుండి ఐనా పూర్ వెళ్లే ప్రధాన రోడ్డుపై కంకర వేయడంతో ప్రమాదకరంగా మారింది.ద్విచక్ర వాహనదారులు చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి ఏదో ఒక పని పైన నిత్యం దోమ మండలానికి వందల కొద్ది వాహనల పైన ఈ రోడ్డుపైనే వెళ్తుంటారు. రోడ్డుపై కంకర ఉండడంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రోడ్డుపైనే ముగ్గురు ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాల గురై చనిపోయారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా



దోమ మండల కేంద్రం నుండి పాల్లెపల్లి మీదుగా ఐనా పూర్ వెళ్లే ప్రధాన రహదారి గుంతలు ఏర్పడడంతో రోడ్డు మారుమతుల కోసం రోడ్డు మొత్తం పూర్తిగా తొలగించి కంకర వేసి వదిలేశారు. దీంతో రోడ్డు పై వెళ్లే వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే ప్రజలు వాపోతున్నారు. వాహనదారులు ప్రాణాలు కోల్పోయిన ఏమాత్రం కనికరించడం లేదని రోడ్డు గురించి పట్టించుకోవడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకులకు ఓట్లపై ఉన్న ధ్యాస జనాల ప్రాణాల పైన లేదా అని చుట్టుపక్కల ప్రజలు వాహనదారులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు నాయకులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. ఈ రోడ్డుపై నిత్యం నరకంలి నిత్యం ప్రజలు పలు పనులపై ఆఫీసు లు దోమ మండల కేంద్రంలో ఉండడంతో ఏదో ఒక పని పైన వందల మంది వాహనాల పై ఈ రోడ్డుపైన వెళుతుంటారు. గతంలో రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో రోడ్డును తొలగించి కంకర వేసి వదిలేశారు. దీంతో ద్విచక్ర వాహనదారులు కంకరపై వెళ్తుండగా ద్విచక్ర వాహనలు అదుపుతప్పి ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు.కావున అధికారుల స్పందించి రోడ్డు మరమ్మతులు చేపించాలని దోమ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్ అన్నారు.

## తూంకుంట పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ..



**వీపనగండ్ల మార్చి 8 నవభూమి:-** వీపనగండ్ల మండలం తూంకుంట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈరోజు స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డిఈఓ గా ప్రేమ్ కుమార్, ఎంఈఓ గాయత్రి, హెచ్ఎం గా రాధారాణి తో పాటు 8 మంది ఉపాధ్యాయుల విద్యార్థులగా వ్యవహరించి పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ మాట్లాడుతూ,,, పాఠశాలలో జరిగే సహపాఠ్య కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దయ్యాపు మురళీ ,అరుణ అటెండర్ సువర్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుగులోత్ సోమన్నను పరామర్శించిన - కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి మార్చి 7 (నవభూమి ):**రాయపర్తి మండలం,జింకురామ్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ సోమన్న మందు తాగి చికిత్స అనంతరం,ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా,వారిని పరామర్శించి,కుటుంబ సభ్యులను అడిగి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నామాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి తొర్రూర్ బ్లాక్ అద్యక్షులు జాటోత్ హమ్య నాయక్ రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టిఎం కృష్ణమాచార్యులుమండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్మండల ఎస్టి సేల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్ మండల ముఖ్య నాయకులు:- చెవ్వ కాశీనాథం,గిరి గాని రాజు, గుగులోతు యాకుబ్,గుగులోతు శ్రీనివాస్,గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోత్ శ్రీను యూత్ అధ్యక్షుడు,గూగులోతు ప్రశాంత్‌లి,నాయకులు గూగులోతు మోహన్,గూగులోతు మహేందర్.పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి చేయూత

**రామగిరి మార్చి 07 నవభూమి:**మృతుని కుటుంబానికి 36 వేల రూపాయలను యువత ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు. ఇటీవల జూలపల్లి లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బొడ్డుపల్లి రాయమల్లు కుటుంబానికి జూలపల్లి యువత 36,000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ డిస్టిక్ మాజీ ప్రెసిడెంట్ జెమిని గౌడ్ మండల యూత్ అధ్యక్షులు రెబెల్ రాజ్ కుమార్, గడ్డం మధునయ్య, సందీప్ గౌడ్, ఆకుల శశి, సందవేనా నాగరాజు, గడ్డం రాజమహేందర్, మారుతీ గౌడ్, నిఖిల్, మారుతీ పాల్గొన్నారు.



# ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బర్

■ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని. గోపాల్ దిన్నె గ్రామంలో రిలే నిరాహార దీక్షలు,





**వీపనగండ్ల మార్చి 8 నవభూమి :-**వీపనగండ్ల మండల గోపాల్ దీన్నే గ్రామ సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గోపాల్ దీన్నే గ్రామంలో స్థానిక సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని రిలే నిరాహార దీక్షలను గోపాల్ దిన్నె గ్రామం బస్టాండ్ ఆవరణలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బర్ పూలదండలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జబ్బర్ మాట్లాడుతూ,,, రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పడం జరిగింది, ఇప్పటివరకు 20 మాత్రమే బోనస్ డబ్బులు వేయడం జరిగింది, ఇంకా 80 శాతం రైతులకు బోనస్ ఇవ్వకపోవడం వల్ల ఆందోళన గురవుతున్నారు, వెంటనే బోనస్ వెయ్యాలి. ఇంకా 40 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు, రైతు భరోసా మూడో ఎకరాల వరకు వేశామని చెపుతున్నారు కానీ, ఇంకా 25% పైగా రైతులకు రైతు భరోసా మూడే ఎకరాల్లోకి ఉన్నవారికి కూడా రాలేదన్నారు. ప్రతి రైతుకు రైతు భరోసా అమలు చేయాలన్నారు. గోపాల్ దీన్నే కు లింకుగా ఉన్న గ్రామాలకు బీటీ రోడ్లు వేయాలన్నారు, గ్రామానికి ఒకే బస్సు వస్తుంది ఇంకా అదనంగా రెండు బస్సులు వేసి రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. 357 సర్వేనెంబర్ లో గ్రామానికి చెందిన దళిత, బిసి వారికి భూమి చూపించి, పట్టాలు ఇవ్వాలన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ,,, మండల పరిధిలో ఆయా గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలని, అలాగే ఎన్నో హామీలు ఇచ్చిన అవి కొన్ని నెరవేరాయాన్ని త్వరలోనే హామీలను అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పెద్దగాజా, గ్రామ నాయకులు శేఖర్ రెడ్డి, వెంకటయ్య, నిరంజన్, భాస్కర్, చంద్రయ్య, రాముడు, కురుమయ్య, కృష్ణయ్య, శ్రీనివాసులు, మౌలాలి, వెంకటేశు, నాగన్న, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారత సాధ్యమే అని నిరూపించిన ప్రైవేట్ ఉపాధ్యాయురాలు ఎండి గౌసియా బేగం



**రాయపర్తి మార్చి 7 (నవభూమి ):**రాయపర్తి మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ గౌసియా బేగం 60 సంవత్సరాలు వయస్సులో కూడా తనకిష్టమైన ఉపాధ్యాయ వృత్తిలో సేవలు అందించడం జరుగుతుంది. చిన్నప్పటినుండి చదువుకోవాలని ఆశయం ఉన్నప్పటికీ చిన్నతనములు తల్లిదండ్రుల కుటుంబ రీత్యా వివాహం చేసినప్పటికీ భర్త ఎండి సాదిక్ (రిటైర్డ్ టీచర్) ప్రోత్సాహంతో దృఢ సంకల్పంతో విద్యను ఇంటి వద్ద పూర్తి చేసి బీఏ బీఈడీని పూర్తిచేసి కుమారులు తన ఎత్తు అయినా కూడా పోటీ పరీక్షలకు డీఎస్సీ 2008లో తన కుమారుడితో పాటు ఎస్సే హిందీ ప్రయత్నించగా కొద్ది మార్పుల తేడాతో ఉద్యోగం రాకపోయినప్పటికీ కూడా సంకల్ప సాధికారత కోసం ఆగకుండా పోటీ పటిమను పాటిస్తూ ఎంతోమంది విద్యార్థులకు గమ్యాన్ని చేర్చడానికి కృషి చేస్తూ తన కుమారులలో ఒకరికి పోలీసు ఉద్యోగం మరియు కూతురు కొడుకులను ఉన్నత చదువులు చదివించి మంచి జీవితాన్ని చూపించి దానితోపాటు తన ఆశయాన్ని విద్యార్థుల విజయాలను చూస్తూ వయస్సు ప్రభుత్వ ఉద్యోగానికి మించిపోయినప్పటికీ కూడా ఇంటి వద్ద ఉండకుండా తనకంటూ కొంతమంది విద్యార్థులు ఉండాలని వారికి సేవనందించాలని భావి సమాజాన్ని నిర్మించాలని పట్టుదలతో స్త్రీ సాధికారిక కు ఆటంకం ఏది కాదు అని నిరూపించిన ఎండి గౌసియా బేగం ను తన భర్త తన కుటుంబ సభ్యులు బంధుమిత్రులు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

■ మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి



**మోమిన్ పేట్ మార్చి 7 (నవభూమి ప్రతినిధి)**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై. మహేందర్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలోని చంద్రాయన్ పల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలను ఎంఈఓ మల్లేశంతో కలిసి తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు ఆరోగ్యంగా ఉండాలంటే మంచి భోజనం మంచి తాగు నీటి వలననే సాధ్యమని విద్యార్థులకు మంచి భోజనం తో పాటు చదువు అందించాలనిసూచించారు విద్యార్థులు అధికారులు పాఠశాలలో కొన్ని సమస్యలు ఉన్నావని అధ్యక్షుల వారి దృష్టికి తెచ్చారు వెంటనే పాఠశాలలో సమస్యలు పరిష్కరించడానికి స్పీకర్ ప్రసాద్ కుమార్ సార్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్యలు పరిష్కరిస్తాం అన్నారు అనంతరం భోజనాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు చక్కగా విద్యార్థులకు చదువు అందించి ప్రయోజకులను చేయాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లేశం మోమిన్ పెట్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు సుభాష్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రొంపి కుంట పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**రామగిరి మార్చి 07 నవభూమి:** రొంపి కుంట పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహిళా మనులను సన్మానించి వారి సేవలను గుర్తు చేశారు. మహిళా శక్తి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేగోళం సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యాయులు నవత, సంతోష్ కుమార్, వనిత, మధ్యాహ్న భోజన వర్కర్లు, స్కావెంజర్లు పాల్గొన్నారు.



## పల్లె దావఖానకు కుర్చీల అందజేత



**రామగిరి మార్చి 07 నవభూమి:**–పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య శుక్రవారం దావకాన సిబ్బంది, రోగుల సౌకర్యార్థం పల్లె దవాఖానకు కుర్చీలు అందజేశారు. ఈ కుర్చీలను అందించినందుకు గాను సర్పంచ్ కి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, ఎమ్ ఎల్ ఎచ్ పి. రూప, ఏ ఎన్ ఎం స్వరూప మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి మార్చి 7 (నవభూమి):** రాయపర్తి మండలం,జింకురామ్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గుగులోత్ నంక్కు ఆనారోగ్యంతో బాధపడుతు మరణించగా,వారి పార్థివ దేహాన్ని సందర్శించి,పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన. మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డితొర్రూర్ బ్లాక్ అద్యక్షులు జాటోత్ హమ్య నాయక్,రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టిఎం కృష్ణమాచార్యులు,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,మండల ఎస్టి సేల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్ మండల ముఖ్య నాయకులు:చెవ్వ కాశీనాథం,గిరి గాని రాజు, గుగులోతు యాకుబ్,గుగులోతు శ్రీనివాస్,గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోత్ శ్రీను యూత్ అధ్యక్షుడు, గూగులోతు ప్రశాంత్,నాయకులు గూగులోతు మోహన్,గూగులోతు మహేందర్ పాల్గొన్నారు.

## మహిళలు ఉన్నత శిఖరాలు ఎదగాలి : ప్రముఖ సంఘసంస్కర్త అయిత పరంజ్యోతి



**చేగుంట మార్చి 8 నవభూమి :–** చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలందరికీ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అయిత పరంజ్యోతి మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు కాబట్టి మహిళలు చదువుకున్నప్పుడే దేశాభివృద్ధి చెందుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎంఈఓ నీరజ, మహిళా ఉపాధ్యాయులు రాధా, రమా,రమాదేవి, సరస్వతి, శ్రీవాణి,రేఖ , ఉమా విజయలత తదితరులు పాల్గొన్నారు

# మానసిక శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరం

- సెటిల్, బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను ప్రోత్సహించిన జిల్లా ఎస్పీ
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి మార్చి 07(నవభూమి ప్రతినిధి):**–వనపర్తి జిల్లా కేంద్రంలోని శుక్రవారం సిల్వర్ జూబ్లీ క్లబ్ వనపర్తి వారి ఆధ్వర్యంలో స్వర్గీయ క్రీస్తు శేషులు నారమ్మ, నర్సిరెడ్డి, బాదం పాండురంగయ్య స్మారక పురుషుల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు మా సిల్వర్ జూబ్లీ క్లబ్ సభ్యుల నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ క్రీడలకు ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా క్రీడల్లో ఉత్సహంగా పాల్గోన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వహకులకు ఎస్పీ అభినందనలు తెలిపారు. క్రీడలలో పాల్గొనడం ఎంతో స్ఫూర్తి దాయకమని ప్రతి ఒక్కరు క్రీడలను ఆడుతూ మనసిక, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని మీరు ఈ క్రీడల ద్వారా మీ శారీరక దారుఢ్యం మెరుగుపడటంతో పాటు, పనిఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ కృష్ణ, సిల్వర్ జూబ్లీ క్లబ్ అధ్యక్షుడు, ఎం.సత్యశీలా రెడ్డి, సెక్రటరీ ఎన్.కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఏ. రమేష్, ట్రెజరర్ బి. నరసింహ, గేమ్ సెక్రెటరీ ఎస్. మోహన్ రెడ్డి, ఎంసీ నెంబర్లు తిమ్మారెడ్డి, రవీందర్, ఎం. శ్రీనివాసులు, సిల్వర్ జూబ్లీ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.









### మంథని జేఎన్టీయూలో లోకమాత

# అహల్యాబాయి హెూల్కర్ 300 జయంతి వేడుకలు



**రామగిరి మార్చి 07 నవభూమి:**–అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షక్ మహాసంఘ్ ఆధ్వర్యంలో శుక్రవారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో లోకమాత అహల్యాబాయి హెూల్కర్ 300 జయంతి వేడుకలు జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అహాల్యాబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఒక మహిళ అయి ఉండి కొన్ని సంవత్సరాల పాటు దైర్యంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిన వీరవనిత అహల్యాభాయి అన్నారు. ప్రతి విద్యార్థి అహల్యాబాయి జీవిత చరిత్రను చదవాలని, ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. హైద్రాబాద్ లోని శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ బి నరేంద్రకుమార్ ప్రత్యేక అతిథిగా హాజరై అహల్యాబాయి జీవిత చరిత్రను వివరించారు. రెండు నిమిషాల పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్తో అహల్యాబాయి జీవితాన్ని కళ్లకు కట్టినట్టు చూపించారు. అహల్యాబాయి జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాన్ని నరేంద్రకుమార్ మంథని కళాశాల లైబ్రరీకి, దానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# లార్వా నిర్మూలనకు డ్రోన్ సహాయంతో పిచికారీ

**కాప్రా,మార్చి 7,(నవభూమి న్యూస్):** కాప్రా డివిజన్ పరిధిలో పెద్ద మొత్తంలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి అందులో మస్కిటో లార్వా వృద్ధి చెందకుండా డ్రోన్ సహాయంతో పిచికారి చేయడంతో పాటు మురుగునీరు నిల్వలో ఆయిల్ బాల్స్ ను శుక్రవారం వేయించడం జరిగింది.సాకేత్ కాలనీలోని పార్క్ రెసిడెన్సి తోపాటు గోకుల్ రెసిడెన్సి అపార్ట్ మెంట్ పక్కన గల మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతంలో (సుమారు ఎకరం ప్రాంతంలో),కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దోమ లార్వా నిర్మూలనలో భాగంగా జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ హేమంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ జగన్,కాప్రా సర్కిల్ అసిస్టెంట్ ఎంటామాలజిస్ట్ డి. రమేష్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ ఆయిల్ బాల్స్ వల్ల ఆయిల్ మొత్తం నీటి పైన ఒక పోరా లాగా ఏర్పడి నీటిలో గల లార్వాకు ఆక్సిజన్ అందకుండా చేస్తుందన్నారు.ఆక్సిజన్ అందకపోవడంతో లార్వా చనిపోతుందన్నారు.దీనివల్ల దోమల బెడద తగ్గి,దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల బారిన పడకుండా ఉండ వచ్చునన్నారు.దీనితో పాటుగా డ్రోన్ సహాయంతో నీటి నిలువ ఉన్న మధ్య ప్రాంతం (మలేరియా సిబ్బంది వెళ్ల లేని ప్రదేశం)లో డ్రోన్ సహాయంతో స్ప్రే చేసారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్,అపార్ట్ మెంట్ వాసులు వినోద్,ప్రసాద్, శ్రీనివాస్,బివి శర్మ,ఇంచార్జ్ ఈఎఫ్ఏ అనిల్,ఎంటమాలజి సిబ్బంది పాల్గొని,దోమలపై వాటి వలన వ్యాపించి వ్యాధులపై అవగాహన కార్యక్రమాలను చేపట్టారు.



# మైలారం రామాలయంలో అభివృద్ధి పనులు



**మార్చు ఎనిమిది నవభూమి:**–రాయపర్తి మండలంమైలారం గ్రామంలఇటీవల గ్రామస్తులకు హామీ ఇచ్చిన మేరకు రామాలయం లో గ్రౌండ్ లో సీసీ బెడ్పనులను తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపిస్తున్న. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి మైలారం గ్రామస్తులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి ఉన్న ఊరు మీద ఉన్న గౌరవం పెరిగిన ఊరిలో ఆలయం మీద ఉన్న ప్రేమను చూసి అందరూ అభినందిస్తున్నారు సీసీ పనులను పరిశీలించిన రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి ధన్యవాదాలు తెలిపిన మాజీ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్



**రామగిరి మార్చి 07 నవభూమి:**–బీసీ రిజర్వేషన్ లను 42 శాతానికి పెంచేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడాన్ని బీసీ బిడ్డగా హర్షం వ్యక్తం చేస్తున్నానని మాజీ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ మహాత్మ జ్యోతి భాపూలే స్ఫూర్తి అవార్డు గ్రహీత ఇజ్జగిరి రాజు అన్నారు. స్థానిక సంస్థల్లో మరియు విద్యా రంగంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో 42 శాతం కోట అమలయ్యే అవకాశం ఉంటుందని. 37 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు 2017లో శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లును వెనక్కి తీసుకోవాలని నిర్ణయించడాన్ని బీసీ బిడ్డగా స్వాగతిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా బీసీల అందరి తరపున మంత్రి మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి బీసీ బిడ్డగా ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎల్ఆర్ఎస్ పథకం కింద మార్చి 31లోపు 20 శాతం రాయితీతో ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి




**చేగుంట మార్చి 07 నవభూమి:**–మెదక్ జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య చెగుంట మండలము లో నీ అనంతసాగర్, చెగుంట గ్రామాలను సందర్శించారు ఇంటి పన్ను వసూలు,మంచినీటి సరఫరా,గ్రామ పారిశుధ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.. చెగుంట గ్రామం లో 2020 పథకం లో భాగంగా మార్చ్ 31 వరకు గల 25శాతం రిబేట్ అవకాశం నీ అందరూ వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి యాదయ్య చేగుంట ఎంపీ ఓ ప్రశాంత్ చేగుంట కార్యదర్శి నరేష్ లింగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ సంబందానికి అడ్డుగా ఉన్నాడని, భర్తను చంపించిన భార్య

- నిందితుల మూడు మొబైల్ ఫోన్లు,మోటార్ సైకిల్ స్వాధీనం
- వనపర్తి జిల్లా డిఎస్పీ వెంకటేశ్వర రావు




**వనపర్తి మార్చి 07(నవభూమి ప్రతినిధి):**–పానుగల్ మండల కేంద్రంలో ఈ నెల 1న అనుమాన స్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన కేసును పానుగల్ పోలీసులు చేదించారు. అందుకు సంబంధించిన వివరాలను వనపర్తి సర్కిల్ కార్యాలయంలో వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వర రావు వివరాలు వెల్లడించారు. ఎండి. జాఫర్ ఖాన్ తండ్రి మన్సూర్ ఖాన్ (45)సంవత్సరాలు,ముస్లిం, వ్యాపారం, పానుగల్ మండలం, పానగల్ గ్రామానికి చెందినా ఎండి పర్వీన్ బేగం భర్త ఎం.డి రహమతుల్లా వయసు (26)సంవత్సరాలు ఇప్పటికి సుమారు 12 నంవత్సరాల క్రితం కర్నూల్ పట్టణానికి చెందినా ఎండి రహమతుల్లా తండ్రి అబ్దుల్ మదిని, వయసు (44) సంవత్సరాలుతో వివాహం అయింది. వారికి ఒక అబ్బాయి, ఇద్దరు ఆడ పిల్లలు సంతానం కలరు. వారికి పెండ్లి అయిన తరువాత రెండు సంవత్సరాలు కర్నూల్ పట్టణంలో ఉన్నారు. వారిద్దరి మధ్య సంసారం విషయంలో గొడవలు రావటంతో, అందాజ పది సంవత్సరాల క్రితమే భార్య భర్తలు, వారి ఇద్దరు పిల్లలతో కలిసి ఆమె తల్లిగారి గ్రామమైన పానుగల్ కు వచ్చి సంతబజార్ కు దగ్గరలో కిరాయి ఇంటిలో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఆమె భర్త పెయింటింగ్ పని, మటన్ కటింగ్ పనిచేస్తూ, ఆమె సంతబజార్ నందు ఒక టైలర్ షాప్ లో టైలరింగ్ నేర్చుకొనుచుండగా టైలరింగ్ షాప్ పక్కన వుండే కిరాణం షాపు నడుపుచున్న (ఏ-1) కుమ్మరి రాఘవేంద్ర వయసు 31 సంవత్సరాలుతో పరిచయమై, వారిద్దరి మధ్య అక్రమ సంబందం ఏర్పడింది. పర్వీన్ తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో రాఘవేంద్రను ఇంటికి పిలిచేదని అల చాలా సార్లు వారు శారీరకంగా కలిసే వాళ్ళమని తెలిపింది. అదే క్రమంలో అందజా ఒక నెల తరువాత పర్వీన్, రాఘవేంద్రలు ఇంటిలో ఉండగా ఆమె భర్త రహమతుల్లా వారిని చూసి పట్టుకొని వారిద్దరిని కొట్టాడని. అట్టి విషయంలో ఆమె భర్త రహమతుల్ల పానుగల్ గ్రామంలో గల పీర్ల చావిడి నందు వారి ఇరువురి కుటుంబ పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టి వారిని మందలించాడు. వారి అక్రమ సంబంధం మనసులో పెట్టుకొని ఆమె భర్త రహమతుల్లా తరుచూ ఆమెను చిత్రహింసలు పెడుతూ రాఘవేంద్రతో కూడా గొడవ పెట్టుకొనేవాడు. ఆమె భర్త బ్రతికున్నంత కాలం వారికీ ఇబ్బందులు తప్పవని భావించి, ఎలాగైనా సరే రహమతుల్లా ను చంపమని లేదా ఆమెను ఎక్కడికైనా తీసుకెళ్ళమని రాఘవేంద్రతో చెప్పగా, రాఘవేంద్ర తనకు పరిచయమున్న కురుమూర్తి తో అట్టి విషయం చెప్పి దానికి గాను కురుమూర్తి రాఘవేంద్ర కు ఇవ్వవలసిన డబ్బులు మాఫీ చేస్తానని చెప్పటంతో కురుమూర్తి కూడా అందుకు ఒప్పుకాగా, అందుకు ఆమె కూడా సరే అని ఒప్పుకున్నాది. వారు అనుకున్న పథకం ప్రకారం తేది 01.03.2025 రోజు తెల్లవారుజామున అందాజా 4 నాలుగు గంటల సమయంలో రాఘవేంద్ర, కురుమూర్తిని రహమతుల్ల ఇంటికి పంపించి రహమతుల్లాతో గొర్రెను కోసేది ఉందని చెప్పి తన వెంట తీసుకొని పానగల్ గ్రామా శివారులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర ఉన్న కేల్ ఐ కాలువ దగ్గరకు వెళ్ళగా అప్పటికే రాఘవేంద్ర తన బైకు పై అక్కడికి వచ్చి వారికీ కనిపించకుండా దాగుకొని వెనకాల వస్తున్న రహమతుల్లాను రాఘవేంద్ర, రహమతుల్లా చేతిలో ఉన్న కత్తిని లాగి విసిరేసి అతనిని కూడా క్రింద పడవేయాగా రహమతుల్లా అరుస్తుండగా రాఘవేంద్ర తన చేతులతో అతని నోరును మూయటానికి ప్రయత్నించగా, రహమతుల్లా రాఘవేంద్ర ఎడమ చేతి చూపుడు వెలిని కొరికాడు. దాని వాళ్ళ రాఘవేంద్ర గోరు ఊడిపోయి రక్తం కారిందని, అప్పుడు రాఘవేంద్ర తన చేతులతో అతన్ని గొంతు పిసుకుతుండగా కురుమూర్తి అతని చేతులు పట్టుకున్నాడు. అప్పుడు రాఘవేంద్ర వెంటనే కురుమూర్తి మెడలో ఉన్న కర్చీపు తీసి రహమతుల్లా గొంతుకు బిగించి ఊపిరాడనియకుండా గట్టిగా పట్టుకున్నాడు. కొద్దిసేపటికి రహమతుల్లా ఉపిరిఆడక చనిపోయాడు. దాంతో ఎవరికి అనుమానం రాకుండా ఉండాలని రహమతుల్లా శవంను, అతని వెంట తెచ్చుకున్న కత్తిని పక్కనే ఉన్న కే ఎల్ ఐ కాల్వలో పడేసి, రహమతుల్లా ను చంపడానికి వాడిన రక్తం అంటిన కర్చీపు అక్కడే ఎక్కడో పడిపోయినది. ఆ చీకటిలో వారికీ దొరకలేదు. రహమతుల్లా కాలువలో పడి చనిపోయాడని అనుకునే విధంగా అతని చెప్పులు టోపీ కూడా తీసి కాలులో పడేసి రాఘవేంద్ర, కురుమూర్తిలు కలిసి మోటార్ సైకిల్ పై వెళ్లిపోయ్యారు. నిందితుల వివరాలు ఏ-1 సూగూరు రాఘవేందర్ తండ్రి బిచిన్న, వయస్సు 31 సంవత్సరాలు, కులం: కుమ్మరి, వృత్తి వ్యాపారం, సంతబజార్ పాన్ గల్ గ్రామ మండలం, వనపర్తి జిల్లా ఏ-2-ప్యాట కురుమూర్తి తండ్రి పీఎం నర్సింహ, వయస్సు: 30, కులం: మాదిగ, వృత్తి లేబర్ పానగ ల్ గ్రామం మరియు మండలం, వనపర్తి జిల్లా, ఏ-3 పర్వీన్ బేగం భర్త రహమతుల్లా, వయస్సు: 27 సంవత్సరాలు, కులం: ముస్లిం,వృత్తి టైలర్, పాన్ గల్ గ్రామం మరియు మండలం, వనపర్తి జిల్లా ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన వనపర్తి సీఐ కృష్ణ, పానుగల్ ఎస్సై శ్రీనివాసులు, పోలీసు సిబ్బందిని డిఎస్పీ ప్రత్యేకంగా అబినధించారు. ఈ సమావేశంలో వనపర్తి సీఐ కృష్ణ, పానుగల్ ఎస్సై శ్రీనివాసులు, శిక్షణ ఎస్సైలు హిమబిందు, నరేష్, వేణుగోపాల్, దివ్యా రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# మద్యం గంజాయి మత్తులో విద్యార్థులపై దాడి చేసిన దుండగులను అరెస్టు చేయాలి

- జెఎన్‌టియు స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరం డిమాండ్



**కూకట్‌పల్లి, మార్చి 07, (నవభూమి ప్రతినిధి)** : మద్యం, గంజాయి మత్తులో సాధారణ విద్యార్థులపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి, వారికి ఇచ్చిన అడ్మిషన్లను రద్దు చేయాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం డిమాండ్ చేశారు. గురువారం రాత్రి మద్యం సేవించి అమాయకులైన ఇద్దరు మొదటి సంవత్సర విద్యార్థులను హాస్టల్ పరిసరాల్లోకి వచ్చి దాడి చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ఎదుట 400 మంది విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్, రాహుల్ నాయక్ మాట్లాడుతూ జెఎన్టియుహెచ్ విశ్వవిద్యాలయం నిజంగా ర్యాంకర్లకు, నూతన ఆవిష్కరణలకు కొలువై ఉండాల్సిందనీ.. అయితే ఈ మధ్యకాలంలో కొంతమంది డీటెయిన్డ్ అయిన విద్యార్థులు పనిగట్టుకుని, విద్యార్థుల ముసుగులో క్యాంపస్ లోకి ప్రవేశిస్తూ మద్యం సేవిస్తూ, గంజాయి సప్లై చేస్తూ విశ్వవిద్యాలయంలో విద్యా వాతావరణాన్ని చెడగొడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది నిజంగా దుర్మార్గ కరమైన విషయం అని అన్నారు. విశ్వవిద్యాలయంలో వివిధ సందర్భాల్లో ఉత్సవాలు జరుపుకుంటున్న సమయంలో కళాశాల ఫెస్టు, బతుకమ్మ ఉత్సవాలు, వినాయక చవితి ఉత్సవాలు, ఉట్టి కార్యక్రమం ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో పని గట్టుకుని మద్యం సేవించి విశ్వవిద్యాలయంలోకి వచ్చి గొడవలు సృష్టించి విద్యార్థులను భయాందోళనలకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇట్టి విషయమై విశ్వవిద్యాలయ ఉన్నత అధికారులకు పలు సందర్భాల్లో ఫిర్యాదులు చేసినప్పటికీ, తగిన చర్యలు తీసుకొని కారణంగా గత సంవత్సరం నుండి ఇదే తంతును కొనసాగిస్తున్నారనీ, దీని కారణంగా విశ్వవిద్యాలయంలో విద్యా వాతావరణం కొరవడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి క్రమంలోనే నిన్న రాత్రి సైతం మద్యం సేవించి అమాయకులైన ఇద్దరు మొదటి సంవత్సర విద్యార్థులను హాస్టల్ పరిసరాల్లోకి వచ్చి దాడి చేయడం జరిగిందని, వెంటనే విద్యార్థులు పోలీసులకు ఫిర్యాదు చేసిన కారణంగా వచ్చి నలుగురిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డిటైనెడ్ అయి సైతం విశ్వవిద్యాలయ ప్రాంగణంలోకి ప్రవేశించి గొడవలు సృష్టిస్తున్నందున వారి అడ్మిషన్లను సైతం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంలో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ క్రమంలో కెపిహెచ్బీ సిఐ రాజశేఖర్ రెడ్డి ఉన్నత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన అనంతరం ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సుజయ్, గగన్, కౌశిక్, నితిన్, సాగర్ నాయక్, దుర్గాప్రసాద్ హేమంత్, బ్రహ్మం, సిద్ధార్థ సాయికుమార్ రాథోడ్, అంజి, విశ్వవిద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు.